

# గెలుపు

**'రావు'**

అవి జగన్నాథ రాజుగారి హయాంనాటి రోజులు !

పెనుమెత్స జగన్నాథ రాజుగారి పేరు వింటే పిట్టలుకూడా నీళ్లు తాగేవి కావు.ఆయనది సుగ్రీవాజ్ఞ! విజయనగర సంస్థానం పొలిమేరలో ఆయనకి అణిగివుండని జీవం లేదు.

ఆయన ధర్మమూర్తి ! పదికుటుంబాల్ని నిలబెట్టేమార్గం వెతకడమే ఆయన ఆలోచన !

చెడి బతికినవాడాయన ! దఫేదారుగా ప్రవేశించి రోజుకు రోజూ ప్రభువుల అనుగ్రహాన్ని పొందుతూ హెడ్డుదివానై సంస్థానాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించేడాయన! ప్రభువులికి రాజ్యకార్యాల్ని గురించిన ఆలోచనే అక్కర్లేకపోయేది.

చదివినది ప్రయిమరీ అయినా ప్రతిభాశాలి అవడంచేత రాజ్యతంత్రప్రవీణుడయాడు. ఆంగ్లభాషావాసన అణుమాత్రమూ ఆయనకి లేదు. ఒకప్పుడు గవర్నరు విజయనగరం వస్తున్నాడని తెలిసి మాట్లాడడానికి ఇంగ్లీషు కొంచెం అభ్యాసం చేసి, తన యేర్పాట్లను చూసి సంతోషించిన ఆ గవర్నరుతో **' What make is my Make? Your Honourable Make is a Make."** అని అన్నాడట! 'మాలాటివాళ్లం ఏం చెయ్యగలమండి! మీవంటిప్రభువు చేసినదే చేత! అనే అభిప్రాయంతో. అది యిప్పటికీ జనుల్లో మాసిపోలేదు.

ఒకప్పుడు ఒక సబుకలెక్టరుకీ, యీయనకీ మాటా మాటా వచ్చింది. ఇతన్ని పరాభవించడానికి తలిచి ఆ కలక్టరు సాయంకాలం లోపుగా వీరి యింటికి ఎదురుగా రోడ్డుమీద శాశ్వతంగా ఉండే లక్కపందిరిని తీయించివేయాలంటూ ఆర్డరు జారీ చేశాడు. 'సాయంత్రంలోపుగా తప్పకుండా తీయించేస్తా' నంటూ యీయన జబాబువ్రాసి ఎనుపకి-అంటే-చెన్నాపట్నం నైరిచ్చి నిమిషాల మీద కలక్టరుకి ట్రాన్సుఫరు ఆర్డరు తెప్పించాడు. ఇతనంత పట్టుదలమనిషి. ఆ లక్కపందిరి యిప్పటికీ మంచిస్థితిలో వుంది.

*　　　*　　　*

ఒకప్పుడు ఒక దరిద్రుడు ఉద్యోగంకావాలని ఈయన్ని ఆశ్రయించాడు. ఏవీ కాళీలు లేక ఒక కంట్రాక్టుపని కల్పించి ఈయన ఇచ్చేడట! అతను పరిపూర్తిచేయించి అణా, పైసలతో లెక్కలు వ్రాసి దాఖలుచేయగా చూచి యీయన 'యీమాత్రం తెలియనివాడవు బతుకుతెరువు ఎలా తెలుసుకుంటావు? అని కూకలేసి లెక్కలు తారుమారు చేయించి ఓ వెయ్యిరూపాయిలసొమ్ము ముట్టజెప్పి పంపేడట!

గుమాస్తాలూ, ఉద్యోగస్తులూ ఎంత చేతకానివారయినా సరే యీయన వాళ్లపొట్టమీద కొట్టేవాడుకాడు. కొందరుగుమాస్తాలు ఒక రిపోర్టు వ్రాసి చేసిన. సంతకాలని చూసి ప్రభువులు ఇతనితో మన సంస్థానంలో యిలాంటివాళ్లే కదూ ఉన్నారు?' అని అనగా ఈయన 'ప్రభూ! ఎలాగైతే నేం లెండి! పని జరిగిపోతూన్నాది. జమాబందీ నిలిచిపోలేదు' అని సమాధానం చెప్పాడట! రాజులుంగారు ఏమీ చెప్పలేకపోయారట !

*　　　*　　　*

వెనకటి కోమారు విజయరామగజపతి మహారాజులుంగారు - అంటే - ఆనందగజపతి మహారాజులుంగారి తండ్రిగారు - (అప్పుడు కూడా దివాను జగన్నాథరాజుగారే లెండి!) ఒక భోగముదానికి అనాలోచితంగా లక్ష రూపాయిలు యిమ్మని దివానుకి ఆర్డరుచేశారట! కాని వీరు ఉపేక్షించారట! ఆ స్త్రీ తనకు రావలసినది రాలేదంటూ మహారాజులుంగారివద్ద ఫిర్యాదు చేసిందట! దివాను "మహాప్రభూ! జమాబందీకి పంపించాను. ఖజానాలో డబ్బులేదు. ఈ రోజు సాయంకాలానకే కరణాలు, సముద్దార్లూ రూపాయలకావిళ్లు పట్టుకొని తమ ఆస్థానానికి వచ్చే యేర్పాటుచేశాను. తమరు ఖుద్దున బహుమతి యిప్పించవచ్చు" అని మనవి చేశాడు. ఇలాటి ఏర్పాటుకూడా ముందుగానే జరిగించాడు ఆయన.

సరిగ్గా ఐదుగంటలకి మహారాజులుంగారు దర్బారులో తక్తు అధిష్ఠించారు. ఒక్కొక్క రివిన్యూ యినస్పెక్టరూ-అంటే-సముద్దారూ కరణాలవెంబడి వచ్చే రూపాయిలకావిళ్లతో వచ్చి మహారాజులుంగారికీ, దివానుగారికీ నమస్కారం చేసి రూపాయిలు కుమ్మరించి రసీదు తీసుకుని వెళ్లిపొయ్యేవాడు. ఇలా ఒక గంట జరిగింది. రూపాయిల కొట్టు పడింది. అప్పటికి గాని లక్షా పూర్తికాలేదు. మహారాజులుంగారి దృష్టి ఆ పోకమీదనే వుంది. 'ఇందరు ఇంత ప్రయత్నంతో కష్టించి తెచ్చిన యీ పోకంతా ఒక భోగందాని వశం చేయడమూ ? అనే ఆలోచన కలిగింది వారికి! దివాను అన్నాడు 'మహాప్రభో! జమాబందీ వచ్చింది. లక్షా పూర్తయాయి. ఇక యేలినవారి యిష్టంప్రకారం జరిగించవచ్చు' అని ప్రభువు ఏమీ చెప్పక దిగ్గున లేచిపోయాడు. భోగందానినోట్లో కరక్కాయ పడింది.

తరవాత ఏ స్వల్పంతోనో దాన్ని తృప్తిపరచి ఉంటారు ప్రభువులు !

ఇలాంటి దివానుకి వ్యతిరేకంగా అనిష్టంగా మహారాజులుంగారు ఏమి జరిగించగలరు?

అంచేత గెలు పెప్పుడూ దివానుదే!

విశ్వాసపాత్రుడైన ఇటువంటి దివాను వ్యవహారాలని చూసుకోవడంచేతే అభినవాంధ్రభోజు లైన ఆనందగజపతిమహారాజులుంగారు అనవరతమూ విద్యాగోష్ఠిలోనే ఆనందించేవారు.

*　　　*　　　*

రామావధాన్లుగారంటే శ్రౌత, స్మార్త క్రియలన్నా, న్యాయసంబంధమైనా అద్భుతమైన మాట! ఆ రోజుల్లో గంజాం, విశాఖపట్నం జిల్లాల్లో ఆయనకి పైచేయి లేదు. కాబట్టే యీ ఆయన దెంకో బులుసు వారయ్యారాయన? బులుసు వారనే ప్రసిద్ధి వచ్చింది; కాబట్టే, వేద రామావధాన్లుగారయినా అ పేరికే చెల్లు. రామావధాన్లుగారనేదే లోకంలో ప్రసిద్ధి కన్నపేరు.

మహారాజులుంగారి రామావధాన్లుగారు వ్యాపారు వైన యిచ్చిన అగ్రహారం విడిచి పెట్టి చెరుపు ఆ జాగ్రతం సంపాదించి మహా రాజులుంగారిప నోహింతపర్గంలో స్థానం ప్రమించుకున్నారు.

రోజూ జరపవలసిన ఔపాసనాన్ని హోత్రాల్ని వదలక స్మార్తకర్మలని జరగ దానికి కోటలో పాపయ్యావధానులుగారినే యాజమాన్యం!

అనేకపర్యాయాలు సుస్వరంగా చెప్తుగా వుండే రికి వేదపారాయణాన్ని విని, మహా రాజులుంగారు అగ్నిహోత్ర గృహానికి వచ్చి విహితకృత్యాల్లో ఆయనకి గల శ్రద్ధని పరికించి ఆనందించేవారు. అవధాన్లుగారిమీద ఆనక నైన అభిమానం కలిగింది క్రమశః ప్రభువులికి.

లక్ష్మీకటాక్షం ఎక్కువ లేకపోయినా ఆ అభిమానమే చాలునంటూ మురిసిపోతారు అవధాన్లుగారు!

అయినా దరిద్రం అనుభవించటం — ఎలా? అర్ధాకలిగా లేకుండా... తూర్పుకెట్టుప విశాలమైన గ్రామంలో...; అతిథి, అభ్యాగతుల ఆదరణా; పెద్ద కుటుంబం; ఇంకేం కావాలి!

మహారాజులుంగారు ఎక్కడికైనా 'క్యాంపు'కు వెళ్లారంటే అవధాన్లుగారు కూడా వెంట వెళ్లవలసిందే;

* * *

మహారాజులుంగారు మొదటి సారి క్యాంపుకెళ్లి వారం రోజులు అయిపోయింది. మహారాజులుంగారు తిరిగి వస్తారని కబురొచ్చింది.

అసలు దివానుగారికే తెలీదు ఏ సంగతి.

బుధవారానికి, బుధవారం యేనిమిదీ, లక్ష్మణవారం తొమ్మిదీ, శుక్రవారం పది ఆ వరోరోజు వుదయం పదకొండిపోయి—అంటే యిల్లు కోటకి పదిగజాల మేరలో వుంది కాబట్టి!—మహారాజులుంగారు వస్తున్నారని తెలిసి చేశారు.

దివానుగారు హాకుముచేయగా రామచెప్పిందని. తాను కోట పక్షిణపు బురుజుమీద నిలబడి తిరుగుతూ వుండగా చింతలపలపు మెరకల మీద గండుజోడుగుర్రాల బగ్గీ, ముందూ, వెనకా గుర్రపుసవార్లూ మాయాయగా కనిపించారనీ.

తొందరగా కోటతో మొదటి కొమ్మని తెలగా గాపెట్టుకుని కనబడినవాళ్లే వెళ్లా హెచ్చరిస్తూ, సందేశం తీర్చుకోడానికి తానూ కోట దగ్గరకు ఎక్కి కోటగుమ్మందగ్గర వున్న గుర్రపు లనీ, బగ్గీనీ, మాసి, హడావుడిగా దిగి అంత స్త్రీలు తగిన స్థానాల్లో వుండాలని హుకుం జారీ చేశాడాయన.

కోటగోపురంమీద ఢంకా, [redacted] బాజాలు మోగుతున్నాయి. మోతీమహలు బయట ఉత్సాహంగా సందడిస్తూ ప్రభుప్రాణులు ఎదురు కోవడానికి వారలందిచ్చి నిలిచివున్నారు.

చేతి ప్రజ తమకి దారి తీర్పుగా దాలు పట్టుకొని ఎదురుగా వస్తున్నారు. సేవకులు విభూతి పండిపళ్లు, పూలబాలుపలు కళ్ళకద్ది వేదపారాయణం ప్రారంభించారు. . .

ఆ శిలాజిలింపటం ఒప్పటి ఆచారం! [redacted]

బగ్గీ గుర్రపు సవార్లతో మోతీమహలు చేరింది.

—కొత్తగా సందడిస్తూ దర్శన్ని, మెచ్చుకొన్ని గ్రహించుకుంటున్నారు. జనాన్ని రాజు గారు—అంటే—దివాను కుటుంబా స్వాగతం వచ్చి బగ్గీ దిగులు తీసి చేతులు జోడించుకొని నిలుచున్నారు.

బగ్గీలోంచి దిగినవారెవరూ?

మహారాజులుంగారు కాదు. వారి పురోహితులు రామావధాన్లుగారు!

నుదుట విభూతి పెండికట్లతో పట్టుగోచి పోసుకొని దోవతితో చంకలో అంగవస్త్రంగా పైమీద పట్టువస్త్రంతో ఆ విగ్రహం బగ్గీలోంచి దిగి సు ఆర్భాటం అంతా స్తంభించి నిశ్చేష్టతతో నిలిచిపోయింది!

దివానుగారు కొయ్యబారి నిలిచిపోయారు.

విషయం అంటే ఏమిటో ఎవరికి తెలియదు. మహాప్రాభవానికి పదిహేను నిమిషాల అపరాజయోగం జరిగింది.

తడబడేటమాటలతో ఆయన దివానుగారితో మహారాజులుంగారు వెనకనుంచి వస్తారట! ముందు నన్ను పంపించారు! అని వివరించారు.

దివాను లోపల అనుకున్నారు మెచ్చు తోయిన మనస్సుతో—'ఆనాడు మహారాజులుంగారిదే గెలుపు' అనీ, 'పున్నెం దానికే యీ పండితుడు అంతా వచ్చి'నాడనీ.

(ఫిబ్రవరి ౩౦ స్త్రీ ప్రపంచ సంచిక)

